# వేటాడే పులులు

◆ పోట్లూరు సుబ్రహ్మణ్యం ◆

**ఆకాశం ఆవులించిందేమో. ఈదురుగాలి సుడులు సుడులుగా తిరుగుతోంది. అది లోకాన్ని దుమ్మెత్తి పోస్తున్నట్లు, సమాజాన్ని సవాలక్ష తిడుతున్నట్లుగా ఉంది.**

హాస్పిటల్ వాతావరణం మామూలుగా బీద సాదలతో క్షణం తీరికలేని సత్రంలా రద్దీగా ఉంటుంది. అలాంటిది ఈ రోజు ఖరీదైన దుస్తుల తో కళకళ లాడుతున్న కాలేజీ స్టూడెంట్సుతో నిండిపోయింది. బట్టలు కళకళ లాడినంత మాత్రాన ముఖాలు కళకళలాడాలనేం లేదుగా! అందరి ముఖాల్లోనూ విచారం ప్రభవిస్తోంది. కారణం. కాలేజీ బ్యూటీగా పేరెన్నిక గన్న మిథ్య ఒంటిమీద కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. సగం కాలి న తర్వాత హాస్పిటల్ లో చేర్చారు. ఆమె తల్లిదండ్రులు

తన జీవితాన్ని చదరంగంలా పరచి ఆడుకొన్నారు. ఒకరి తర్వాత ఒకరిగా నలుగురు పెద్ద మనుషులు. నాలుగు తుమ్మెదల మధ్య పడ్డ నల్లిక లువ విరిగిన తన సుతి మెత్తని రెక్కల్ని చూసి ఎలా విలపిస్తుందో అలా అయింది తన బ్రతుకు. నాలుగు వైపుల నుంచి తరుముకొస్తున్న నాలుగు పులుల మధ్య ఒక్క అమాయకపులేడి ఎంత దూరం తప్పించుకు పరుగెత్తగలదు. ఏదో కోణంలో ఏదో ఒక పులి వాత పడక తప్పదు గదా. ఆ వేటలో తన నరభక్షకి వాతబడింది. ఆకాశమంత ఆశలు పెట్టు కొన్న తన జీవితం మొదలు నరికిన చెట్టులా తయారయ్యింది. ఆమె నోట్లోంచి అదే పనిగా నురగ రాసాగింది.

ఆ నురుగల వెనుక... .... ...

గురునాథంకి ఈ మధ్యనే విజయవాడ నుంచి ట్రాన్స్ఫరు వచ్చింది. వచ్చిన కొత్తలో లాడ్జిలో రూము తీసుకుని ఉండేవాడు. అతనికి జీవితాన్ని అనుభవించడం సరదా. సాయంత్రం కాలేజీ వదిలే సమయానికి గేటు దగ్గర వెయిట్ వేయడం అమ్మాయిలతో పరిచయాలు చేసుకోవడం అతని కొక సరదా. ఈ మధ్యనే అతని కన్ను మిథ్య మీద పడింది. ఇకనేం రోజుకొక డ్రస్సుతో ఆమెకు దర్శనం ఇచ్చేవాడు. చాలా సార్లు ఆమెను ఒంటరి గా చూసి మాట్లాడడానికి ప్రయత్నం చేసాడు. కానీ ఆమె రిజర్వుడు నెస్‌కు భయపడేవాడు.

" రజనీ. ఓ రజనీ. ఎక్కడున్నావ్" హాల్లోకి వచ్చింది మిథ్య.

"ఏమండీ రజని ఏం చేస్తోంది" అడిగింది

●●●

**అతనికి జీవితాన్ని అనుభవించడం సరదా!**

●●●

లోపల్నుంచి వచ్చిన రాజమ్మను.

"రజని ఇప్పుడే పుస్తకాలు సర్దుకొని మీ ఇంటి కి బయలుదేరాలంటున్నది. ఇంతకీ వాళ్ళన్నయ్య గదిలో ఉందేమో చూడు"

మిథ్య నేరుగా నీలకంఠం రూంలోకి వచ్చింది. "ఏమండీ రజనేం చేస్తుంది" తేనెల్లాంటి ఆ మాటలు వినేసరికి నీలకంఠానికి ప్రాణం వచ్చినట్లయింది. నిరాశగా శూన్యంలోకి చూస్తూ ఆలోచిస్తున్న వాడల్లా

"రజని విషయం తరువాత చెబుతాను. ముందు నా ప్రేమలేఖ చదవండి. ఈ ప్రేమోపహతుడి చివరి కోరికను కాదనకండి" అంటూ పై పైకే వస్తున్న అతన్ని చూసి భయపడింది. కోపాన్ని తగ్గించుకొని మంచి మాటలతోనే ఇటు వంటి వాళ్లకు బుద్ధి చెప్పాలనుకుంది.

"నీలకంఠం గారూ. నేను మీ చెల్లెలుతో స్నేహం కోసమే వచ్చాను. మీ విషయాలలో నాకు సంబంధంలేదు"

★ ★ ★

కాలేజీ యూనివర్సరీ కాంపిటీషన్స్‌లో ప్రైజులన్నీ రవి, మిథ్య. జెంట్స్‌లో రవికి చాలా ప్రైజులు వచ్చాయి. లేడీస్‌లో మిథ్య ఎక్కువ ప్రైజులు సంపాదించింది. ఇద్దరూ ఒకరి నొకరు అభినందించుకున్నారు. మరుసటిరోజు...

"నీవు కాలేజీలో చేరిన రోజే నీ రూపం నా హృదయంలో ముద్రవేసింది. అది ఖరీయమైన ఈనాడు వేళ్ళు పాతుకుపోయింది. నేను నిన్ను

అంతగాఢంగా ప్రేమిస్తున్నాను. ఈ విషయం ఎన్నిరోజుల్నుంచి ఆలోచించి ఆలోచించి చివరకు ఈనాడు చెప్పాలని తీర్మానించుకున్నాను''

●●●

**రెండు చేతులు ఆమెను చుట్టి వెనక్కు లాక్కున్నాయి.**

●●●



రవీ. నేను ఆలోచించుకోవాలి''

''అలాగే ఆలోచించుకోండి. మీ అభిప్రాయం నిదానంగా తెలియజేయండి''

★ ★ ★

ఆరోజు ఆదివారం. ఇల్లంతా సందడిగా ఉంది. మిథ్య కిదేమీ అర్థం కాలేదు. స్నానం చేయించి, జడనిండా పూలు పెట్టి, కొత్త చీర జాకెట్టులతో అలంకారం చేసారు. తరువాత చెప్పింది వాళ్లమ్మ అసలు సంగతి.

పదకొండు గంటల సమయంలో ప్రక్కింటి అబ్బాయి, వాళ్ళమ్మ, ఆమె పెద్ద కొడుకు, అతని భార్య వచ్చారు. పెళ్లిచూపుల తతంగం మామూలుగా జరిగిపోయింది. వారు మాట్లాడుకొన్న మాటలు సారాంశం. వాళ్లబ్బాయికి నాలుగు సంవత్సరాలనుంచి పెళ్ల ప్రయత్నాలు చేస్తున్నారట. అతను పెళ్లికి అంతత్వరగా ఇష్టపడనట్లు, ఈ రోజు అతనికై అతనే మిథ్యను చేసుకుంటాననే సరికి వాళ్లకు ఆనందమయింది.

అందరూ పన్నెండు గంటల ప్రాంతంలో వెళ్లిపోయారు. మిథ్య నాన్నగారి సూచన ప్రకారం డిగ్రీ అయిన తర్వాతనే పెళ్లి చేసుకుంటామని వాళ్లు ఒప్పుకున్నారు. అతను చిరునవ్వుతో తననే చూస్తుంటే చాలా అందగాడే అనిపించింది మిథ్యకు. పేరు ప్రకాశం అని తెలుసుకుంది.

★ ★ ★

'ఛీ. ఏమిటీ పాడుగాలి' అనుకుంది. ఈదురు గాలి విసురుగా కొడుతోంది. టైము చూస్తే ఆరుంబావయింది.

**ఆ విషం రోజు రోజుకూ తన కడుపులో పెరుగుతోంది.**

ఆకాశం మేఘావృత్తమయినందువల్ల లోకమంతా చీకటి ఆవరించుకొంది. ఆఖరి పీరియడ్ కాగానే ప్రైవేటు క్లాసు పెట్టుకొన్న బాటనీ లెక్చరర్ సుశీలా మేడమ్ వాతావరణం సరిగా లేక కొద్దిసేపు చూసి క్లాసు కాన్సిల్ చేసుకొంది. అంతా తలా ఒక దిశకు నడుస్తున్నారు. 'ఖర్మ. ఈరోజు రజని కూడా సెలవు పెట్టి ఊరికి పోయి ఉంది' అనుకొంది మిథ్య.

క్రమేణా సన్నగా మొదలైన వర్షం పెద్దదయింది. ఇక వర్షపు జోరు భరించలేక ప్రక్కనే కనిపించే పంచాయితీ ఆఫీసు వరండాలోకి వెళ్ళి నిలబడింది ఇక్కడుంటే తనకేమీ భయం లేదు. ఇల్లు దగ్గరే. ముందు వీధిలో మనుషులు తడుస్తూ వడివడిగా పోతున్నారు.

ఆలోచిస్తుండగానే లైట్లు పోయాయి. అరె. అనుకొంది. ఇంతలో రెండు చేతులు ఆమెను పట్టి వెనుక్కు లాక్కొన్నాయి. ఆమె మెత్తని గుండెలు అతని కరకు హృదయం మీద, ఆమె సన్నని నడుము అతని ఉదరం మీద, అతని నల్లని పెదవులు, ఆమె లేని చిగురు పెదవుల మీద వ్రాలాయి.

"ఎవరు నీవు. నన్నొదులు. నీచుడా" అంటూ అరచింది. కాని ఆమె అరుపులకు బయటకు రానీయకుండా తన పెదవులతో అదిమిపెట్టాడు. ఆమె శరీరాన్ని, అతని శరీరం స్వాధీనం చేసుకొంది. ఆమె అణువణువూ తనదిగా చేసుకొన్నాడు. ఆమె తన సర్వస్వాన్ని పోగొట్టుకొని వెక్కి వెక్కి ఏడుస్తూ ఉంది.

"మిథ్యా" పరిచయం ఉన్న గొంతు వినిపించే సరికి ఉలిక్కిపడింది.

"నేనుమిథ్యా. గుర్నాథంని. నిన్ను నీడలా వెంటాడి జాగ్రత్తగా చూస్తున్నా. కానీ ఈరోజు వర్షంలో తడిసి అజంతా సుందరిలా ఉన్ననిన్ను చూసి నిగ్రహించుకోలేక తప్పుచేశాను. నన్ను క్షమించు. నీ జీవితానికి కళంకము రాకుండా త్వరలోనే పెళ్ళి చేసుకొంటాను" గుర్నునాథం ఓదార్చసాగాడు.

"ఛీ నీచుడా. నీవా నా జీవితాన్ని ముక్కలు చేసింది. పురుషుడవైయుండీ "ప్రేమ" అనే పవిత్రమైన పదానికి నీవు ఇచ్చే నిర్వచనం ఇదా. నన్ను నాశనం చేసావు. నాకీ ప్రపంచం మీద నమ్మకం లేదు. చచ్చిపోతాను. ఈ ముఖం ఎవరికీ చూపించలేను" భోరున ఏడ్చింది.

కొత్తసంవత్సరం తన పన్నెండు రెక్కల్లో రెండు రెక్కల్ని విదిల్చి వేసింది. మిథ్యకు గురునాథంకు గల అనుబంధంఅంతకంతకూ పెరిగిపోయింది. కాలేజీలో ఈ విషయం దాదాపు అందరికీ తెలిసిపోయినట్లే.

మిథ్య ఆలోచనలతో మండిపోతోంది. తన ఇరవై సంవత్సరాల జీవితం ప్రశాంతంగా గడిచింది. కాని ఈ సంవత్సరం తన జీవితంలోకి ఒక విష జంతువు ప్రవేశించింది. అది వేసిన కాటుకు శరీరం అంతా విషం ప్రవహిస్తూ ఉంది. అది వదిలిన విషం రోజు రోజుకూ తన కడుపులో వృద్ధి పొందుతోంది.

సమయం మిట్ట మధ్యాహ్నం కావడంతో రోడ్డు మీద జనం అంతగా తిరగడం లేదు. తను ఇపుడు నాలుగు నెలల గర్భవతి. ఈ విషయం ఒక్క గుర్నాథం కు తప్ప రెండో వాళ్లకు తెలియదు. ఆమెకు అంతకు గంట క్రితమే జరిగిన సంఘటన గుర్తుకొచ్చి కళ్లలోంచి నీళ్ళు బొట్లు బొట్లుగా రాసాగాయి. తన శీలాన్ని దోచుకొన్నప్పట్నుంచి తనకోసం టౌనులో ఒకమారుమూల ప్రత్యేకంగా రూము తీసుకొన్నాడు. రోజూ తను అతన్ని అక్కడ కలుసుకొనేది. ఎప్పటి కప్పుడు పెళ్లి వాయిదా వేసేవాడు. కాని ఈ మధ్య తను గట్టిగా పట్టు పట్టేసరికి రిజిష్టరు మారేజి చేసుకుంటానని ఒకతేదీ నిర్ణయించాడు. కాని అప్పట్నుంచీ అసలు తనను కలుసుకోవడానికి రావడం లేదు. తను ఈరోజు ఆ రూము దగ్గరకు వెళ్లి వాకబు చేస్తే అతను రూము ఖాళీ చేసాడని, ఎక్కడో ఇల్లు తీసుకున్నాడని చెప్పుకొచ్చాడు. అక్కడున్న ఒక కుర్రవాడు. వాడే సామాను కూడా అక్కడకు చేర్చాడట. తను వాడి సహాయంతో ఇల్లు అడ్రసు తెలుసుకొని అక్కడకు చేరింది. వాడు వ్రేలితో చూపించిన ఇంటి వరండాలోకి పోయింది.

"ఏమండీ ఇక్కడేనా గుర్నాథం గారుండటం" అనడిగింది. ఎదురుగా ఒడిలోనిపాపకు పాలిస్తున్న ఒక స్త్రీతో

"అవును. ఇదే ఆయన ఇల్లు. నేను ఆయన భార్యను" గట్టిగానూ, అంతకంటే అనుమానంగానూ అడిగిందా స్త్రీ.

మిథ్య తనను ఏమి వింటుందో అర్థం కాలేదు. భూమి రెండుగా చీలి తను అందులోపడినట్లు, ఆకాశం విరిగి తను ముక్కలైనట్లు అనిపించి ఒణుకుతున్న శరీరాన్ని ప్రక్కనున్న స్తంభానికి చేర్చింది.

"మీరెవర్ని గురించి చెబుతున్నారో. నేను అడిగేది స్టేట్ బ్యాంకులో పనిచేస్తున్న గుర్నాథం గురించండీ. ఆయనకింకా పెళ్లి కాలేదు. నేను ఆయన్ను పెళ్లి చేసుకోబోతున్నాను"

"అయితే నేననుకొన్నంతా అయిందన్నమాట. ఓరి దేముడోయ్ ఈయన్తో నేనెట్లా ఏగేదిరోయ్"

★ ★ ★

కాని ఆమె ఊహ తలక్రిందులు కావడానికి సరిగ్గా వారం రోజులు కూడా పట్టలేదు. తనను వివాహం చేసుకోవడానికి అర్రులుచాచిన ప్రకాశం 'మిథ్యతో సంబంధం కుదుర్చుకుంటారేమో వద్దని' ఇంట్లో చెప్పాడట. అది పనిమనిషి ద్వారా మిథ్యకు తెలిసింది.

ఇక నీలకంఠం అయితే సరేసరి. తనను చూసి తప్పించుకొని తిరుగుతున్నాడు.

ఇలా అందరూ తనను రకరకాలుగా అవమానించే సరికి మనసు తల్లడిల్లిన మిథ్య ఇంటికొచ్చి ఎవరూ లేని సమయంలో ఈ పని చేసింది.

ఇదీ ఆ మరగల వెనుక కథ....

మిథ్య కొద్దిగా కదిలింది. వెంటనే నర్సు తెలియజేసేసరికి డాక్టరు వచ్చి పరీక్షించి ఏం ఫర్వాలేదని చెప్పాడు.

ఒక అర్థరాత్రి ఆమెకు కడుపునొప్పి వచ్చి అబార్షనయిపోయింది. ఇప్పుడు నిజంగానే దుఃఖించింది మిథ్య

★ ★ ★

ఇప్పుడు మిథ్య బాంకులో పనిచేస్తోంది. శరీరం మీద కాలిన మచ్చలు తప్ప ఆమె మనసులో ఎలాంటి మచ్చలు లేక స్వచ్ఛంగా ఉంది.

ఆమెను పెళ్లి చేసుకోవడానికి కొంత మంది ముందుకొచ్చారు కూడా. కాని అందర్నీ చిరునవ్వుతో తిరస్కరించింది.

నేను హాయిగా స్వేచ్ఛగా స్వతంత్రంగా బ్రతుకుతున్నాను. నా జీవితాన్ని నేను మలచుకోగలను. తెలిసి తెలిసీ మగవాడి ఆధిపత్యాన్ని కోరుకొనేంత పిచ్చిదాన్ని కాదు. అయామ్ ఏ ఫ్రీ బర్డ్. స్వేచ్ఛా విహంగాన్ని అనుకొంది మిథ్య తృప్తిగా. ●